రెండవ కూర్పు

"మట్టితో తయారైన శరీరం కాలిమట్టిలో కలిసిపోయింది. పంచభూతాలపాళ్లు పంచభూతాలతో కలిసిపోయేయి. విరిగిన పంజరంలోంచి చిలుకవలె ఆత్మ యెక్కడికో యెగిరిపోయింది. ఇదే యీ భవసాగరంలో మానవజీవన యాత్రారంభం, ప్రగతి, అంతం........." ఈజీ చైరులో కూచుని వేణు వేదాంతపు మైకంలో మునిగిపోయేడు.

కాని అమరపుతుణికం. ఎంతలో ముగిసిపోతుందో యాత్ర యెవ్వరికీ తెలీదు. అదే అగోచరపదార్థంయొక్క పరమరహస్యం!

ఎదురుగా టేబిలుమీద వున్న ఫోటోలో శ్యామల పెదవులమీద చిరునవ్వు తురగలిస్తుంది. 'ఎందుకా దిగులు! మనసు శరీరం దృఢంగావున్న యీమూడు పదులు నిండని మీకు నేను చెప్పాలా! నేను భౌతికంగా మీ యెదుట లేను గాని, కొంచెం మీలో పరిశోధించుకోండి. మీ అంతరాళంలో ప్రతి అణువూ నా ప్రణయంతో పులకించడం లేదూ?......' వేణు శరీరం జలదరించింది.

* * *

'ధైర్యం వహించు వేణూ' అన్నాడు ప్రాణమిత్రుడు రాజారావు తనవొడిలో వొరిగిపోయి వెక్కి వెక్కి యేడుస్తూన్న వేణుతో.

'ఏం ధైర్యం వహించేది రాజా...ఇంత దగా యెక్కడైనా వుంటుందా...నిమిష నిమిషాన్నీ పన్నీరు పాయసంతో నింపి, మూడేళ్లపాటు నన్ను మరపించిన శ్యామలే లేకపోతే, యింకా ధైర్యం యేమిటి!...' అతడికి దుఃఖం కట్టలు తెగిన యేరులా పొర్లి పొర్లివస్తూంది. 'నాకు దేవుడిచ్చినది గుండె గాని బండరాయి కాదు......'

'అందుకే దాన్ని చిక్కబట్టాలి. దృఢం చెయ్యాలి. బండరాయి యేపాటి! సుత్తి పెట్టికొడితే పొడి అవుతుంది. వజ్రాఘాతాలవంటి కష్టాలు వచ్చినా నిభాయించుకుని తిరుగుతూన్న గుండెలు నీచుట్టుప్రక్కనే యెన్నో వున్నాయని తెలుసా?...'

వేణు లేచి కన్నీరు తుడుచుకొని 'నువ్వన్నదాంట్లో సత్యంవుందేమో' అన్నట్టు చూసేడు రాజారావు వేపు.

'రాజా! ఇప్పుడెక్కడనుండి రావడం?'

'పూనానుంచి. నాకు పూనా బదిలీ అయినట్టు నీకింకా తెలియజెయ్యనైనా లేదు, యీలోగా యీవార్త తెలియజేసింది మీ వదినె......మీ వదినెకు నెలలు నిండేయికదా...మా పూరంతా వాదస్తుల మయం...... అయినాగాని వేణూ! జబ్బుగా వున్నప్పుడు తెలియజెయ్యరాదా. ముఖమైనా చూడ్డానికి ప్రాప్తి కలుగును. మీ వివాహానికి రాలేకపోయేను!"

'నాకుమాత్రం చెప్పిందా? ఎంత అదాట్టుగా దగాచేసింది' బరువుగా జవాబిచ్చేడు కన్నీళ్లు పెట్టుకుంటూ. కర్మ చెయ్యడానికి లేస్తూ జాలిగా రాజారావు వేపు చూసి 'పన్నెండు అయిపోయేదాకా వుండిపో— నా గుండె కొంచెం కుదుటపడుతుంది' అన్నాడు.

వేణు వెళ్ళిపోయేకా రాజారావతని పడకగది పరిశీలించ జొచ్చేడు. అల్మారాలకున్న అల్లిక తెరలు, రంగురంగుల చైనా

శ్రీ అంగర వెంకటకృష్ణారావు,
శ్రీ ఆలమూరు సూర్యనారాయణ

కూజాలలో సుందరమైన కాగితంపువ్వులు వస్తువుల అమరిక, గోడలకున్న పటాల సొంపు చూస్తూ, వేణు యీ మూడేళ్లయీ జీవితం వొకతీయనికలలా గడిపి వుండాలని గ్రహించేడు. వెంటనే పోల్చేడు యీ చిర వియోగం తను బోధించినంత సులువుగా భరించరానిదని.

'వేడినీళ్లు సిద్ధంగావున్నాయి, పోసుగోనాయినా' అంది వేణు మేనత్త. రాజా వెనక్కు తిరిగి క్రిందిపెదవి కొరుకుతూ అన్నాడు, 'అత్తయ్యా! నిజంగా వేణుకు తీరనికష్టంవచ్చింది......'

'ఔను నాయనా... వాళ్లతండ్రి పోయినప్పటికెంతవాడు. ఆనాటినుండీ నా చేతులలోనే పెరిగాడు. తల్లిదగ్గరకు వెళ్లేవాడే కాదు. ఆమెపోతే వాడికి లోటేలేనట్టుంది. కాని యిది భరించరానిది. కుమిలిపోతున్నాడు.

'శ్యామల ఫోటో లేదా?'

'లేకేం నాయనా...యెన్నో వున్నాయి. మొన్ననే అన్నీ యే పెట్టెలోనో దాచేశాడు. వాటిని చూడను, యేడవను. పోనీ అవి కంటబడకుండడమే నయంఅనుకున్నా,'

'అత్తా మీరేం అనుకోకుండావుంటే నే నోటి అంటా...'

'చెప్పు నాయనా అనుకోడానికేముంది.'

'వేణుని త్వరగా వొకయింటివాడిని చెయ్యడం శ్రేయస్కరం...'

'నువ్వు చెప్పింది నిజం...'

'మీరు చెప్పండి వాడితో...'

'నామాట వింటాడా...'

రాజారావు పెద్దగా నిట్టూర్చేడు.

* * *

రాజారావు అన్నమాటలు జ్ఞాపకానికి వచ్చి వెకిలిగా చిన్న నవ్వు నవ్వేడు వేణు. 'నన్నొకయింటివాడిని చేస్తాడట!' తిరిగి హేళనగా గళరవంచేసి పెదవులు విరిచేడు.

నీళ్లు పోసుగోవడానికి వెళ్లినప్పుడు సబ్బుడబ్బి తువ్వాలు పట్టుకుని యెవరో వెనకవచ్చినట్టు, భోజనం చేసి ఆఫీసు బట్టలు వేసుగుంటూంటే చీలిన తమలపాకు అందించడంలో గాజుల సవ్వడి వినిపించినట్టు, తలంటి పోసుగుంటూంటే తనశరీరంమీద గండు చేపలవంటి కనుచూపులు ప్రాకుతూన్నట్టు, అనుభూతి పొందుతూ, వెంటనే అది తన భ్రమ అని తెలిసి, జీవితం యెంత మాయ నాటకం? అనిపించేదతనికి. ఎంతమాయ నాటకమైనా సహపాత్ర లేకపోతే యెంత కష్టం! సంభాషణలు లేక జీవితం అంతా స్వగతాలమయమైపోతే, ఆ బరువు యెత్తడం యే మానవుడి తరం! ఈ ఆలోచన తట్టగానే అతని గుండెలు అశ్రుభారంతో క్రుంగిపోయేయి!

అతడు తరుచు యీ ఆలోచనలలో మునిగిపోయి, బహిః ప్రపంచాన్ని మరిచిపోతూన్న విషయం మేనత్త గ్రహించింది. అలాంటి సమయాల్లో అతని నేదో ప్రస్తావనలోకి దింపి మనోవేదన ఉపశమింప జేసేందుకి ప్రయత్నించేది.

'ఎన్నాళ్లిలా దిగులుపడతావు నాయనా? నీకేం లోటు? నువ్వు సమ్మతి

చూపితే వందలకు వందలు సంబంధాలొస్తాయి. ఒక యింటివాడిపై వంశం నిలబెట్టడం నీవిధి.'

'అత్తా నాకా అదృష్టం యీ జీవితంలో లేదు. శ్యామల నన్ను తనతో స్వర్గధామంలోకి తీసుకువెళ్ళి, నన్నక్కడనుండి నరకకూపంలోకి తోసి, తనుమాత్రం అక్కడే వుండిపోయింది. ఈ జీవితయాత్రలో నాకు తిరిగి శ్యామలవంటి సహప్రయాణికురాలు లభించదు."

'వెఱ్ఱివాడా! లోకంలో మంచితనం, అందం నిండుకొన్నాయనుకున్నావా, రాజావద్దనుండి రేపో నేడో జాబురాదా! చూడు నాజ్యోతిషం. నీకు యీ వైశాఖ మాసంలో వివాహం కాకపోతే నాపేరు సీతమ్మ కాదు. నాకూ శక్తి వుడిగిపోతూంది. సాయంలేకుండా ఎన్నాళ్లీదగలనీ సంసారం; అని ఆమె వంటింట్లోకి వెళ్ళింది.

వేణుకీ మాటలు చేదనిపించేయి. తన బాధ వీళ్ళెవరికీ తెలీదనుకున్నాడు. 'కాలిన ప్రేయసి దేహం, కారుకంపు యీలోకం!' అన్న సూక్తిలో లోతు అనుభవించినవాడే గ్రహించగలడు.

* * *

ఉన్నపాళంగా బయలుదేరి రమ్మని రాజారావు వ్రాసిన వుత్తరంమీద వెళ్లారు వెళ్ళేడు వేణు. ఆ పిలుపుకు అర్థం వేణుకు తెలీదుగాని, సీతమ్మకు తెలుసు. ఆమె తన పెట్టెలో సిల్కుచొక్కాలు నేలంపంచలు సర్దుతూంటే, 'ఏమిటత్తా నీ చాదస్తం! ఎందుకివన్నీ పెళ్లికెడుతున్నట్టు' అన్నాడు. 'అల్లాగే నాయనా, నీ నోటిమాటగా వొక్కడివేవెళ్ళి, యిద్దరుగా తిరిగిరా' అని దీవించింది.

తన భార్యపోయిన ఏడాది తరవాత రాజాని చూడగానే వేణు విశాల నేత్రాలలో అరుణరేఖలు ప్రస్ఫుటించేయి. అంత అదార్తుగా తనను పిలిచినందుకు కారణం కూడా అడగలేకపోయేడు. గొంతులో వుండ బిగుసెక్కిపోయింది. కాని రాజా భార్య శాంత కాఫీ తెచ్చి అతనిముందు పెట్టగానే అతని హృదయంలోంచి దుఃఖం వుబికి కన్నీళ్లు జలజల రాలేయి.

'నాయనా, గడిచిపోయిన కాలం తిరిగి రాదు. నువ్వు చిన్నవాడివి. మగవాడివి. నీ హృదయం మహాసముద్రం.'

'నేను నిర్భాగ్యుడిని వదినా. నా గుండెలో మానని గాయం యేర్పడింది...'

విద్యావంతురాలైన ఆమె నేత్రాలలో వెలుగులు వెలిగేయి. జవాబు చెప్పలేదు. పసపసపండువంటి తన పిల్లడిని అతని వడిలో వదిలి లోపలికి వెళ్ళింది. ఆమె చేష్టలో అతని కొక దివ్యసందేశం గోచరించినట్టయింది.

రాజారావు, వేణు భోజనాలు చేస్తున్నారు. శాంత వడ్డిస్తూంది. ఆమె నిర్మల హృదయంలోంచి వచ్చిన నవ్వులు చిరుమువ్వల రవళిలా మ్రోగుతున్నాయి.

'మరిదిగారు మొహమాట పడకండి. కావలసినవి అడక్క అక్కరలేనివన్నీ వేయించుకోండి' ఈ హాస్యాని కతనికి పకాలున నవ్వు వచ్చింది.

రాజా అందుకున్నాడు, 'కబుర్లు చెప్పకపోతే ఒక మంచిచెల్లెల్ని సంపాయించుకోరాదూ. ఆ కావలసినవి అక్కరలేనివి ఆవిడే చూసుకుంటుంది.'

'సంపాయించిపెడితే నాకేం బహుమానం యిస్తారు మరిదిగారు?' వేణు వెలవెలబోయేడు.

'మా తమ్ముడితరఫున నేను జవాబు చెప్తున్నా...!

'మీరేం వకాల్తుతీసుగొన్నారా?'

'ఔను...మరి వొదినెలు లంచాలడిగితే, అన్నలు వకాల్తు తీసుకోక

శ్రీకృష్ణుని వంశం విశ్వవ్యాప్తం

క్లాప్రోతు అనే పాశ్చాత్య పండితుడు “*Asia Polyglotta*” (ఆసియా ఖండపు నానా భాషలు) అనే గ్రంథములో యిలా వ్రాసియున్నాడు. రష్యాయొక్క ఉత్తరభాగమైన సైబీరియాలోను యూరోపు ఖండఉత్తరభాగమైన ఫిన్లండు దేశములోను “సమ్మొమేదులు” అనే తెగవారున్నూ “చేదెలు” అనే తెగ వారున్నూ కలరు. “శ్యామ” అనునది శ్రీకృష్ణుని కొక బిరుదనామము వంటిది. ఈ యదు వంశజులు “శామ యదులు” అనబడేవారు. వీరే “సమా యదులు” లేదా “సమొయేదులు” అని వ్యవహరింపబడుతున్నారు. “చేదెలు” అనబడే తెగవారు “జేదులు” లేదా “యదులు” అని గ్రహించవలెను.

యదు వంశీకులు చిరకాలము మధ్య ఆసియాలో రాజ్యము చేసిరనియు మధ్య ఆసియాలో పైచెప్పిన తెగలవారుఉండినట్లును “రేమూసా” అనే పండితుడుకూడా వ్రాయుచున్నాడు. జేదు జాతివారు “యద్‌కీడం” అను ఒకానొక పర్వతశ్రేణిసీమ నాక్రమించి యున్నట్లుమొగలాయివంశపు మొదటిరాజైన బేటరు చక్రవర్తి వ్రాసియున్నాడు.

క్రీస్తు పుట్టుటకు పూర్వము 1200 సం॥లకు పూర్వమే యదువంశీకులు భారతదేశమును విడిచి పెట్టినప్పుడు “యద్-కీ-డం” అనే చోట వారు ఆగినట్లుగా రాజపుటానా లోని జైసాల్మరులో లభించిన యదువంశ చరిత్రలో ఉంది. “యదు-కీ-డం” అనగా “యదుదుర్గము” అని అర్థం.

★ రెండవ కూర్పు ★

యెలాగూ? ఏణ్ణర్థం గడువులో బారసాల [illegible]ముక్క తినిపిస్తాడు.'

'ఆ మాటమీదే నిలవండి... ఏం నాయనా వేణూ, మీ అన్నయ్య చెప్పింది వినలేదా?' వేణు తలయెత్తి 'ఆఁ?' అని ప్రశ్నించేడు. 'నేను కొంచెం పరాకుగా వున్నా. మీరేం అంటున్నారో సరిగా వినడంలేదు...'

శాంత రాజావేపు కనుసైగజేసింది. రాజా అది అర్థం చేసుకున్నాడు.

'మరేంలేదు వేణూ. ఈ వూళ్లో నీ కొక సంబంధం అగుపించింది. అప్సరసవంటి పిల్ల—పదహారేళ్లప్రాయం...'

వేణు చేతులోవున్న కడి విస్తరిలో జారవిడిచేడు. తన మోడుబారిపోయిన హృదయవృక్షాన్ని తిరిగి చిగిర్పించే చల్లని వాన యీ జీవితంలో కురుస్తుందని అతనికి యేమాత్రం నమ్మకంలేదు. జీవితప్రయాణంలో అడుగుపెట్టగానే తన కాళ్లు విరిగిపోయేయి. పడినచోట పడివుండడమే గాని గత్యంతరంలేదు. మరగాళ్లు మరగాళ్లే! శ్యామల వొక అపూర్వమణి! తన చేతిలోంచి కాలగర్భంలోకి జారిపోయింది. తిరిగిరాదు...ఇలా పరుగెడుతున్నాయి అతని వూహాలు.

శాంత అన్నది 'నాకు తెలుసునాయనా నీ బాధ, నాకూ హృదయంవుంది. కాని నేను నూటిగా చెపుతున్నా. మా సలహా కాదనకు. ఈ అవకాశం జారవిడకు. నీ దుఃఖాన్ని, నీకు ఆపాదింపబడిన లోపాన్ని మరపించే సౌందర్యరాశి నువ్వు 'సై' అంటే నీ పాదాలమీద వాలబోతూన్నది. కాదనకు. ఎన్నినదులు వచ్చి తనలో ప్రవహించినా భరించే సముద్రం పురుష హృదయం... బేలపడకు...'

'వెంటనే రాజా అందుకున్నాడు, 'పోనీ నీకంత బందిలేదు. మధ్యాహ్నం వాళ్లింటికి వెడదాం. పిల్లని చూడు. తరవాత నీయిష్టం' అతని మౌనం అర్థాంగీకారంగా గ్రహించేరా దంపతులు.

మధ్యాహ్నం మూడు గంటలకు రాజా, శాంత, వేణు చూపులకు వెళ్లేరు.

గదిలో చాపమీద రాజా, వేణు కూచున్నారు. శాంత, పెళ్లికూతురు తల్లి, పెళ్లికూతుర్ని తీసుకువచ్చి యెదురుగోడ దగ్గరగా వేసిన చాపమీద కూచోపెట్టేరు.

పదహారేళ్ళ పడుచు. సౌష్ఠవం కలిగిన శరీరం. బంగారుచాయ మేను. చెంపకు చేరవేసి కళ్లు. జరీకమ్మి అంచుకుట్టిన తెల్ల పట్టుచీర, ముదుర ఆకుపచ్చరంగు సిల్కు చోళీ ధరించింది. ఆమె నేత్రాలలో సిగ్గుకన్న భయం యెక్కువగా గోచరం వొతూంది.

'అమృతం! వొక పాట పాడమ్మా' శాంత పురమాయించింది. అమృతం తన అమృతకంఠంతో పాడిన పాట యెంతో జాలిగా వుంది. వేణు గోడలనున్న చిత్రాలకేసి చూస్తున్నాడు.

చూపులు ముగిసి యింటికి వచ్చేరు. వేణు తన నిరుత్సాహం వ్యక్తపరచేడు. తను స్వయంగా చూసుకుని కాదంటే వాళ్ళేం జేస్తారు. సాయంత్రం తిరిగి శాంత వెళ్ళి వాళ్లతో వొక బొంకు బొంకింది, వెయ్యి రూపాయలు వేణు యివ్వలేనన్నాడని.

అమృతం తండ్రి 'ఆడపిల్లల వర్తకం' చేస్తాడు. అప్పటికి పెళ్ళిచేసిన ఆరుగురు కూతుర్లనీ వెయ్యేసి రూపాయలకమ్మేడు. వాళ్ళ జీవితాలు ధ్వంసం అయేయని వేరే చెప్పక్కరలేదు. ముసిలి భర్తలతో వాళ్ళ యౌవనం అడవిగాచిన వెన్నెలైంది. ఇది కడగొట్టు అమృతం వంతు. వేణు చిన్నవాడని, అందగాడని అమృతంతల్లి మురిసింది. కొసకళ్లంట రెండు దొంగచూపులు విసరి అమృతం వేణుని చూసి అతడిని తనకు భర్తగా ప్రసాదించమని భగవంతుని హృదయంలో ప్రార్థించింది. శాంత తెచ్చిన వార్త ఆ తల్లిపిల్లల హృదయాల్లో కార్చిచ్చు పెట్టింది!

వేణు తనను నిరాకరించినందుకు అమృతం మొదట కన్నీరు వదవద కార్చింది. కన్నతండ్రి డబ్బుకక్కుర్తిచేత రాక్షసుడికి వల్లే ముసిలివాళ్లకీ ముంతలకీ కూతుర్లని అమ్మేతూంటే, యీ సంఘం యెలా వొప్పుగుంటూందో అని ఆమెకు కోపంవచ్చింది. కడకు యీ సంఘనిర్మాతలైన పురుషజాతిమీదే ఆమెకు అసహ్యం కలిగింది. కాని యేం జేస్తుంది? తనకోసం కూడా యేమూలనో వొక డెబ్భైయేళ్లబోసితాత సిద్ధంగా వుండివుంటాడు సంచులు పట్టుగుని. సంతలో పశువును కొన్నట్టు కొనుక్కుపోతాడు. ఈ ఆలోచనలతో రాత్రి అంతా వెక్కి వెక్కి యేడ్చింది. ఆమె కన్నీళ్ళతో హృదయంవలె పక్క కూడా తడిసిపోయింది.

ఆరాత్రి వేణుకూడా హృదయాందోళనతో పుచ్చేడు. తెలతెలవారుతోంటే వీధి అరుగుమీద కూచుని ముఖం కడుక్కున్నాడు. అక్కడికి కొంచెం దూరంలో వీధి కొళాయివుంది. అటు గూడగానే అగుపించిన దృశ్యాన్ని అతనికళ్లు నమ్మలేకపోయేయి. గుండెలు గట్టిగా కొట్టుకున్నాయి. అప్రయత్నంగా తన కాళ్లటువెంపు నడిచాయి. ఆ నిశ్శబ్ద నిర్మానుష్యవాతావరణంలో కొళాయినీళ్లు పట్టుగుంటూందొక పిల్ల. ఆమెను పరకాయించి చూడగానే వేణు తన జీవిత పుస్తకంలో పుటలు రెపరెప వెనక్కు తిరిగినట్టనుభూతి పొందేడు.

ఆమె అతడినిచూడగానే తల అటుకేసి తిప్పుకుంది. అతని శరీరం చమర్చింది. తడబడతూ, 'మీ దేవూరుపిల్లా' అన్నాడు. ఆమె నాగుపాములా కస్సుమంది. 'ఎంత మోసగాళ్లు మగాళ్లు! పువ్వులను మట్టుకుపోతూ పరిమళంకోసం ఆకాశంకేసి ముక్కు తిప్పుతారు' అని సగంనిండిన బిందె యెత్తుకుని చరచరసాగిపోయింది.

నిరాశతో, నిర్వేణ్ణహృదయంతో అతడింటి ముఖం పట్టుతుండగా శాంత బిందెతో వస్తూ, అతడు కొళాయిచేరడం, అమృతం విడిపోవడం గమనించింది.

GOVERNMENT OF MADRAS
మద్రాసు ప్రభుత్వ ఉత్పత్తి
సత్యమేవ జయతే

కేరళ
సాండల్‌వుడ్ సబ్బు
(పరిశుద్ధమైన తైలమునుండి తయారైనది)

దినమంతా తాజాగా
వుండుటకు

రళసోప్ ఇన్‌స్టిట్యూట్ కోజికోడ్.
పార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు
మద్రాసు, వారి ఒక డివిజను.

Sistas K S; 28

"నన్ను 'గాడిద' అన్నావటగా!"

"అవును అన్నమాట నిజమే."

"ఎందుకన్నావ్? మర్యాదగా క్షమాపణ వేడుకొంటావా, లేదా?"

"వేడుకొంటాను."

"ఎప్పుడు?"

"గాడిద కనుపించినప్పుడు!"

తరవాత యీవిషయం వేణు రాజాతో చెప్పి అటువంటి పిల్ల తనజీవితాన్ని తిరిగి ఆనందమయం చెయ్యగలదన్నాడు ప్రాధేయపూర్వకంగా. శాంత, రాజారావు ఆదేపనిగా పకపక నవ్వుకొన్నారు, చూపుల కళ్ళిన ... యేం జూసు కున్నాడో అని.

'బాగుంది కాని తమ్ముడూ, నీకు నచ్చిన పిల్లని జతపరచే చాకచక్యం మీ వదినె కున్నదిగాని నాకు లేదు. నీ పిటీషను ఆమెకు పెట్టుగో...' వేణు శాంతవేపు జాలిగా చూసేడు.

'నేను ప్రయత్నిస్తాగాని, నెగ్గితే నాకేం బహుమతి యిస్తారు మరిదిగారు...'

రాజారావు భార్యవేపు చురచుర చూసేడు 'శాంతా, నీకు మాటమాటకీ బహుమతులే? మరీ లంచగొండివై పోతున్నావు.'

శాంత పకపక నవ్వింది, లంచ మివ్వక పోతే...అని యేదో సామెత చెబుతారు లెండి.

'అయితే నీకెంత లంచం కావాలి?'

'ముందుగా వెయ్యిరూపాయిలు...'

రాజా వేణువెంపు తిరిగేడు 'ఆలోచించుకో తమ్ముడూ...మంచి తరుణం...'

వేణు వణుకుతూ 'చెక్కు పుస్తకం తీసుకురాలేదు...' అన్నాడు. 'పరవాలేదు, నువ్వు మాటిస్తే, నీ తరఫున నేను మాట యిప్పుతాను.

ఆరాత్రి ఆడపెళ్లివారింట్లో పెద్ద యుద్ధం జరిగింది. సనేమి ఆ సంబంధం తనకు వద్దని, నిర్బంధిస్తే నూతిలో వురుకుతానని అమృతం పట్టుబట్టింది. కాని ఆమె మాట యెవరు వింటారు. అడ్డుచెపితే వాత మారుస్తానన్నాడు తండ్రి.

కుహూ కష్టంమీద వివాహం జరిగింది. రాజా, శాంత, అమృతం తల్లి, అమృతం, వేణు తిరిగివచ్చేశారు. సీతమ్మ హృదయం ఆనందంతో పున్నమనాటి సముద్రంలా పొంగిపోయింది.

శాంత స్వయంగా గది శృంగారించింది. అమృతానికి యెంతో నచ్చచెప్పింది. 'చెల్లీ! నువు బహు అదృష్టవంతురాలివి. వేణు నవనీత హృదయుడు. అతడిని సుఖపెట్టి నువు సుఖపడు.' కాని యీ సుద్దులు అమృతానికి రుచించలేదు. గదిలోకి బలవంతాన వెళ్లి వొకమూల నక్కి నుంచుంది.

గదిలో వొకపదినిమిషాలపాటు నిశ్శబ్దం. వేణు అమృతం చెయ్యి మృదువుగా పట్టి 'ఈకాసు నీ కొంగున కట్టనిస్తావా?' అన్నాడు. ఆమె చెయ్యి విసిరిపారేసింది. ధారాపాతంగా కన్నీరు గార్చి యేడ్వ జొచ్చింది. ఆమె దుఃఖాన్ని వేణు అర్థం చేసుగో లేకపోయేడు.

'అమృతం! నావల్లయేం అపరాధం జరిగిందో తెలీదు. జీవితంలో నే నొక పెద్ద దెబ్బతిని వున్నాను. నేనీ జీవితం ఒంటరిగా గడపవలసిందే అని, యీ భారం నిస్సహాయంగా మోయవలసిందే అని తలచాను. నే నే అమూల్యమణిని పోగొట్టుకొన్నానో అది తిరిగి సహజంగా లభించదు. కాని నాయెడ విధి కరుణామృతం వర్షించిందని మురిసేను. నా వల్ల జరిగిన అపరాధం యేమిటో చెపితే అది దిద్దుకోడానికి ప్రయత్నిస్తాను. ఒకటికి రెండు భగ్నహృదయాలు దురపిల్లడం నా అభిమతం కాదు. పువ్వులు ముట్టుకు పోతూ, ఆకాశం కేసి ముక్కు తిప్పేనా? అదెప్పుడు."

అమృతం పైటతో కళ్ళు తుడుచుకుంది. 'చూపులకు వచ్చినప్పుడు నిరాకరింపబడిన నేను తిరిగి మీకెలా నచ్చేను?' ఈ ప్రశ్నకు వేణు ఆశ్చర్యపోయేడు.

'పిచ్చిదానా, ఆనాడు నిన్ను చూడడానికే వచ్చినట్టు యిప్పుడే తెలిసింది నాకు. నిన్నప్పుడు చూడనే లేదు. అప్పుడు నా హృదయం రక్తసిక్తమై వుంది. కాని నిన్ను చూడగానే నా గాయం మాయమైంది. ఇప్పుడు మరొకరహస్యం వెల్లడవుతూంది. చూడు...' అని తన పెట్టె తెరచి శ్యామల ఫొటో తీసి అమృతానికి చూపేడు. మొదట ఆమె దానిని క్రీగంటితో చూసింది. వెంటనే ఆమె ఆశ్చర్యంతో వుక్కిరిబిక్కిరైంది. ఫొటో తీసుకుని నిదానించి చూసింది.

'ఇది నాఫొటో! మీ కెలావచ్చింది' అప్రయత్నంగా ఆమె నోటంట యీ వాక్యం వెలువడింది.

వేణుకళ్లు సముద్రాలైపోయేయి. డగ్గుత్తిక చేత మాట పెకలలేదు.

ఆ సన్నివేశం వర్ణించరానిది. ప్రక్కయింట్లో రేడియో వేణునాదామృతం వొలుకుతూంది. కౌగిలిలో కరిగి పోతూన్న నూతన్నదంపతుల్ని చూడలేక సిగ్గుతో చందమామ మబ్బుమాటుకు పారిపోయేడు. ★

హకల్ బెరీఫిన్
వెల రూ. 2-0-0
ఆంధ్రగ్రంథమాల
మద్రాసు- 1



కావలెను
ఫిలిము కంపెనీకి
కొత్త తారలకు, ఇతర ఆర్టిస్టులకు గ్యారంటీగా అవకాశం లభించును. ఫిలిము, మరియు రికార్డుపెట్టుటకు మీరు రు 20/-లు పంపగలిగిన వెంటనే మాకు వ్రాయండి. లేకున్న వ్రాయవద్దు.
Maharaja Film Company,
12 th Road, Khar, Bombay-21.